కేసుల్లో రాజీపడేలా
పోలీసులు కృషి చేయాలి
- ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 24 : కేసులు రాజీపడేలా కృషి చేయాలని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అధిక కేసుల్లో రాజీపడేలా ఫిర్యాది, ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని జిల్లా సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లను ఆదేశించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు చాలెంజ్‌గా తీసుకుని కేసుల్లోని ఇరువర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీసులకు సూచించారు.

బీడీ కార్మికులకు
పెరిగిన భత్యం ఇవ్వాలి

మాట్లాడుతున్న కార్మిక సంఘం నేతలు

రామాయంపేట, ఫిబ్రవరి 24: బీడీ కార్మికులకు పెరిగిన భత్యాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అందజేయాలని బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంది సత్యం అన్నారు. శనివారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ పెరిగిన జీత భత్యాన్ని జనవరి నుంచి కార్మికులకు వర్తింపజేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7లక్షల మంది కార్మికులు బీడీల పైనే బతుకుతున్నారన్నారు. కార్మికులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపి, చర్యలు చేపట్టాలన్నారు. బీడీ కార్మికులకు పీఎఫ్ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఐరేని రాజేందర్, నర్సింహులు, ఎస్‌కే హాసన్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులను
చెల్లించాలి : టీపీటీఎఫ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24 : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం టీఫీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ రెండేండ్లుగా జీఫీఎఫ్, జీఎల్ఐ బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బును, దానికి వడ్డీ కలిపి చెల్లించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా రూ.3,200 కోట్లు జీఫీఎఫ్ పెండింగ్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాలసీ గడువు పూర్తై రెండేండ్లు గడుస్తున్నా డబ్బులు చెల్లించకపోవడంతో చాలామంది ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉన్నా.. ఒక్క రెగ్యులర్ మండల విద్యాధికారి లేకపోవడంతో విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకచొరవ తీసుకుని విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని
అమలుచేయాలి : తపస్

చేగుంట, ఫిబ్రవరి 24 : పాత పెన్షన్ అమలు చేయాలని తపస్ జిల్లా కార్యదర్శి చల్లా లక్ష్మణ్ కోరారు. శనివారం చేగుంటలో మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, 317జీవోతో నష్టపోయిన టీచర్లకు న్యాయం చేయాలన్నారు. ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ నేతలు మల్లారెడ్డి, తిరుపతి, నరేందర్, ఈశ్వరయ్య ఉన్నారు.

కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా.. సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

ఏడుపాయల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- వైభవంగా జాతర నిర్వహించాలి
- సమీక్షలో కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఏడుపాయల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి, వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మార్చి 8, 9, 10 (మూడు రోజుల పాటు) నిర్వహించనున్న ఈ జాతర ఏర్పాట్ల ప్రగతిపై శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ఈ ఏడాది జాతరకు భక్తులు గతం కంటే ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండడమే జాతర విజయవంతానికి చిహ్నమన్నారు. అధికారులు సమిష్టి సమన్వయంతో ఈ మూడు రోజులు కష్టపడి పనిచేయాలన్నారు. అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ పిన్ పాయింట్ వారీగా రోజు వారి షిఫ్ట్ ప్రకారం సిబ్బందికి విధులు కేటాయించి, పాసులు జారీ చేయాలని, తద్వారా సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఫోర్, టూ వీలర్ పాసుల జారీ, పార్కింగ్‌ను హేతుబద్ధీకరించడంతో జాతరలో చాలా సమస్యలు అధిగమించొచ్చన్నారు. బ్యారీకేడింగ్, పూర్తి చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్మికులను నియమించుకోవాలని సూచించారు. షవర్లు, తాగునీటి కుళాయిలు, శౌచాలయాలు అన్ని వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా నలుమూలలు, ఇతర ప్రాంతాల నుంచి బస్సులు నడపాలన్నారు. గజ ఈతగాళ్లు, వైద్య ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్, డీఆర్డీఏ శ్రీనివాసరావు, మెదక్ ఆర్డీవో అంబదాసు రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా
తక్షణమే చర్యలు తీసుకోవాలి

వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా జిల్లా వ్యాప్తంగా మున్సిపల్, గ్రామాల్లో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా బోరువెల్స్, పైప్‌లైన్, కుళాయిల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి రాకుండా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్, జడ్పీసీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ శ్రీనివాస్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కమలాకర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తితోనే మానసిక ప్రశాంతత

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి
- గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే హాజరు
- ఊరూరా జాతరలు, ఉత్సవాలు



శివ్వంపేట : తిమ్మాపూర్‌లో గంగమ్మతల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట/ చిలిపిచెడ్/ మెదక్ రూరల్, ఫిబ్రవరి 24 : శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మతల్లి జాతర వైభవంగా జరిగింది. శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితోపాటు ప్రముఖులు హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూషఅశోక్‌గౌడ్, సీనియర్ నేతలు సత్యంగౌడ్, యాదాగౌడ్, మర్రి మహేందర్‌రెడ్డి, గునంగారి రాజు ఉన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో కుంకుమార్చన

చిలిపిచెడ్ మండలం అజ్జమర్రి గ్రామంలో తిరుమల తిరుమతి దేవస్థానం ఆధ్వర్యంలో సత్యనారాయణ వత్రం, కుంకుమార్చనలు, గోమాత పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ పండితుడు లక్ష్మీనారాయణ, ఉపన్యాసకుడు కొన్యాల రాంరెడ్డి, భజన శుధ్య కార్మికులు నిర్వహించారు.

అభివృద్ధి పథంలో
మెదక్ నియోజకవర్గం

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని కాంగ్రెస్ పార్టీ మెదక్ బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో సిద్దిపేట మాత్రమే అభివృద్ధి చెందిందని, మెదక్ వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ చొరవతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏడుపాయల అభివృద్ధి, మెదక్‌లో సుందరీకరణ పనులు ముమ్మరంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

చిలిపిచెడ్, ఫిబ్రవరి 24: టీఎస్‌యూటీఎఫ్ మండల మహాసభను చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు గంగాధర్‌రావు తెలిపారు. శనివారం మహాసభలో యూటీఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా వెంకటస్వామి(చండూర్), ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ (చిలిపిచెడ్), ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సభ్యులుగా బాల్‌సింగ్, మోహన్, సంతోష్‌కుమార్, మహేశ్, శంకర్‌రావు, శ్రీకాంత్, నజీర్, మహేశ్వరి, అనిత, పద్మజ, శ్యాంసుందర్, రమేశ్‌ను ఎన్నుకున్నారు.

సమయపాలన పాటించాలి

మెదక్ రూరల్, ఫిబ్రవరి 24: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈవో నీలకంఠం హెచ్చరించారు. శనివారం మండలంలోని గుట్టకిందిపల్లి, శివ్వాయిపల్లి ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు, పాఠశాలల్లోని పరిసరాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో
ఖాళీ పోస్టుల భర్తీ

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు 2, ఎంఎల్‌హెచ్‌పీ 11, స్టాఫ్‌నర్సు 30, ఫార్మసిస్ట్‌లు 4, వీసీసీఎం 1, ఫిజిషియన్స్ 2, క్వాలిటీ మేనేజర్ 1, సపోర్ట్ స్టాఫ్ 1 ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 24 : కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సామ్యాతండాలో ఒకే ఇంటికి చెందిన రుదవత్ గోప్యా నాయక్, రుద్రావత్ రాంకీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కులను శనివారం నర్సాపూర్‌లో అందజేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నేతలు భిక్షపతి నాయక్, లక్ష్మణ్, ముకుందరెడ్డి, మాణిక్యం ఉన్నారు.

సామ్యా తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబ సభ్యులకు బీమా చెక్కులను అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

పన్ను చెల్లించలేదని దుకాణాలు సీజ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24: ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయ వాణిజ్య దుకాణాలను శనివారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. 2004 నుంచి ఆస్తి పన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేసినా స్పందించడం లేదని, దీంతో 23షాపులు, బ్యాంకును సీజ్ చేసినట్లు మున్సిపల్ ఆర్వో హర్షద్ తెలిపారు. 2004 నుంచి నేటివరకు రూ.15 లక్షల ఆస్తి పన్ను బకాయి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. నెలసరి అద్దె కోదండ రామాలయ కమిటీకి చెల్లిస్తున్నామని, సీజ్ చేస్తే వ్యాపారాలు దెబ్బతింటాయని మున్సిపల్ అధికారులతో దుకాణదారులు మొర పెట్టుకున్నారు.



మున్సిపల్ సిబ్బందితో దుకాణదారుల వాగ్వాదం

ద్విచక్ర వాహనాల
దొంగకు రిమాండ్

తూప్రాన్, ఫిబ్రవరి 24 : ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న వ్యక్తిని తూప్రాన్ పోలీసులు పట్టుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. రామాయంపేట పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన కోలల ప్రకాశ్ ఇటీవల తూప్రాన్ మండల శివారులో వేర్వేరు ఘటనల్లో నాలుగు ద్విచక్ర వాహనాలను దొంగలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం కోలల ప్రకాశ్‌ను పట్టుకుని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

నర్సాపూర్ కోర్టులో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

★ జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, ఫిబ్రవరి 24 : సంతానం లేని తల్లిదండ్రులు పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత తెలిపారు. శనివారం నర్సాపూర్‌లోని కోర్టులో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ.. ప్రజలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ప్రజలు స్థిరాస్తులను తెల్ల పేపర్ లేదా బాండ్ పేపర్‌లో విక్రయాలు జరుపొద్దని, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వృద్ధులను పట్టించుకొని కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పీఎల్‌సీ కేసులను పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూపా రాణి, శ్రీనివాస్‌రెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవోను సన్మానించిన సిబ్బంది

జడ్పీ సీఈవో ఎల్లయ్యను సన్మానిస్తున్న జడ్పీ కార్యాలయ సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24: మెదక్ జిల్లా జడ్పీ సీఈవోగా శనివారం విధుల్లో చేరిన ఎల్లయ్య, డిప్యూటీ సీఈవో రంగచారిని కార్యాలయ సిబ్బంది, పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు రఘుపతి, రాజ్యం, మహమ్మద్‌ఖుర్షి, సిద్దిరాములు, మహిపాల్, రామస్వామి, ఆస్రాప్, ఆంజనేయులు సన్మానించారు.

ప్రతిభ ఉంటేనే రాణించగలం

సదస్సులో మాట్లాడుతున్న సెంట్రల్ యూనివర్శిటీ ఇఫ్లూ ప్రొఫెసర్ రాజారామ్

- సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ రాజారామ్
- మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24: నేటి సమాజంలో ప్రతిభ ఉంటేనే వృత్తి, నైపుణ్య రంగాల్లో రాణిస్తారని సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ రాజారామ్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కళాశాల రాజనీతిశాస్త్రం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా రాజారామ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఇతర నైపుణ్యాలను సైతం నేర్చుకోవాలన్నారు. మహనీయుల పుస్తకాలు, సైన్స్, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సదస్సులో సమన్వయకర్త రాజాగౌడ్, వక్తలు కొండల్‌రెడ్డి, నరసింహం, ప్రిన్సిపాల్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ సింహారెడ్డి, అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, గణపతి, సుధాకర్, తిరుమల్‌రెడ్డి, దినాకర్, చంద్రశేఖర్, వామన మూర్తి, సమీరా, అన్నపూర్ణ, విశ్వనాథ్, మురళి, హరిత, సుధారాణి పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయాభివృద్ధికి రూ.50వేల విరాళం

మక్కరాజిపేట ఎల్లమ్మ ఆలయాభివృద్ధికి మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌గౌడ్‌కు శనివారం అందజేశారు. - చేగుంట, ఫిబ్రవరి24

పాఠశాల అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

ఝాన్సీలింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గ్రామ కమిటీ సమావేశం

రామాయంపేట, ఫిబ్రవరి24: 'మనఊరు -మనబడి'లో మంజూరైన నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని హెచ్ఎం రాంచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఝాన్సీలింగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో తీర్మానించారు. గ్రామంలోని విద్యార్థులు మనబడిలోనే ఇంగ్లిష్ మీడియంలో చదువుకునేలా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. సమావేశంలో మాజీ సర్పంచ్ పంబాల జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వరంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా :1) M/s. శ్రీ తిరుమల క్లాత్ స్టోర్ (ప్రాతినిధ్యం వహించు వారు యజమాని: శ్రీ గండే సురేష్), ఇం.నం. 9-117, మెయిన్ రోడ్, చేగుంట, చేగుంట మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ-502255. యజమాని/తనఖాదారు : 2) శ్రీ గండే సురేష్ తండ్రి శ్రీ జి. అంజయ్య ,ఇం.నం. 9-117, మెయిన్ రోడ్, చేగుంట, చేగుంట మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ-502255. కో-ఆబ్లిగెంట్ : 3) శ్రీ తొడుపునూరి సురేష్ తండ్రి టి. నర్సింహులు, ఇం.నం. 8-16/1, చేగుంట మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ- 502255.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31.12.2023 నాటికి **రూ. 34,53,015.57 పై.** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామం వద్ద గల 104 చ.గజాల ఎస్టేర్డం కలిగిన, వార్డు సం.9, ఇం.నం. 9-117, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో భవనం & భూమి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: దొంతిరెడ్డి రాంరెడ్డి ఇల్లు మరియు షాపు, దక్షిణం: శంబుని సత్యం ఇల్లు మరియు షాపు, తూర్పు: జాతీయ రహదారి నం.7, పడమర: వరసంధి.

రిజర్వు ధర: రూ. 77,00,000/- బయానా: రూ. 7,70,000/- బిడ్ పెంపుదల: రూ. 77,000/-

తదుపర వివరాలకు సంప్రదించండి: **9885333877**

ఇ-వేలం తేది మరియు సమయం: 27.03.2024న మ॥12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం డాఖలు కొరకు ఆఖరు తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 16.03.2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆస్తిగీల బిడ్డరు **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ - 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. **మొబైల్ నం. 9849365426, 9391315006**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు గ్యారంటార్/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 21.02.2024,
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

సంతోష్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

- కుటుంబీకులకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పరామర్శ
- హాజరైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

సంతోష్‌రెడ్డి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి

కౌడిపల్లి, ఫిబ్రవరి 24: కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం కౌడిపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, చిలుముల మదన్‌రెడ్డి, నర్సారెడ్డి అంత్యక్రియలకు హాజరయ్యారు. సంతోష్‌రెడ్డి మృతిపై సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్‌రెడ్డిని హరీశ్‌రావు పరామర్శించారు. అంత్యక్రియలో ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్